# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

పత్రికా ప్రకటన తేది.08.02.2017.

## గుట్కా కేసులో ఆరుగురి నిందితులు అరెస్టు

ఈ మధ్య కాలంలో నగరంలో నిషేధంలో ఉన్న గుట్కాలు విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.08.02.2017న టాస్క్‌ఫోర్స్ మరియు పెనమలూరు పోలీసులు కలిసి యనమలకుదురులోని ఒక ఇంటిలో ఉన్న గుట్కా బస్తాలను స్వాధీనం చేసుకుని నిందితున్ని అదుపులోనికి తీసుకుని విచారించి అతను ఇచ్చిన సమాచారంతో తాడేపల్లి గూడెం, రాజమండ్రికి చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 14 లక్షల విలువైన గుట్కా బస్తాలను మరియు ఆటోను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.....ది.08.02.2017న టాస్క్‌ఫోర్స్ పోలీసులకు రాబడిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి. శ్రీ మురళిధర్‌గారు, వారి సిబ్బంది మరియు పెనమలూరు ఇన్స్‌పెక్టర్ శ్రీదామోధర్, వారి సిబ్బందితో కలిసి యనమలకుదురులోని ఒక ఇంటిలోకి ఆటో నుండి గుట్కాబస్తాలను దించుతున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించగా నిందితుడు తాడేపల్లిగుడెంకు చెందిన కరిమినాగమల్లేశ్వర రావు (23) ఇతను గత కొంతకాలంగా నగరంలో నిషేధంలో ఉన్న గుట్కాప్యాకెట్లను తాడేపల్లి గుడెం నుండి విజయవాడ తీసుకువచ్చి నగరంలో పలుచోట్ల అమ్ముతున్నట్లు తెలిసింది. ఇతని వద్ద నుండి సుమారు 4 లక్షల విలువైన గుట్కా బస్తాలను మరియు ఆటోను స్వాధీనం చేసుకుని, ఇతను ఇచ్చిన సమాచారంతో పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లి గుడేంకు చెందిన బెజవాడ నాగేశ్వరరావు (52)ను అదుపులోనికి తీసుకుని విచారించి ఇతని వ్ద నుండి సుమారు 2.5 లక్షల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. వీరితోపాటు వీరు ఇచ్చిన సమాచారంతో రాజమండ్రికి చెందిన ఇద్దరు వ్యక్తులు అప్పన్న అప్పారావు (48) మరియు రామిశెట్టి వెంకటేశ్వర రావు (59)లను అదుపులోనికి వీరి వద్ద నుండి సుమారు 5 లక్షలు మరియు లక్ష రుపాయల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకుని వారిని కూడా అరెస్టు చేయడం జరిగింది.

మొత్తం గుట్కాలను విక్రయిస్తున్న నలుగురు నిందితులను అదుపులోని వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం సుమారు 14 లక్షల విలులైన గుట్కాబస్తాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా నాగమల్లేశ్వర రావును మరియు బెజవాడ ప్రసాదరావులపై గతంలో కూడా విజయవాడ పోలీసులు పలు గుట్కా కేసులలో వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది. వీరిని చివరి సారిగా విజయవాడ పోలీసులు డిసెంబర్‌నెలో వీరిఇద్దర్ని అరెస్టు చేసి జైలుకు పంపించారు.

వివరాల్లో వీరికి గుట్కా ఒరిస్సా నుండి రోడ్డు మార్గం లేదా రైలు మార్గం ద్వారా రాజమండ్రికి చేరుకుని అక్కడ నుండి తాడేపల్లి గూడెం - విజయవాడ తీసుకువస్తారు. ఇక్కడ మల్లేశ్వర రావు వాటిని యనమలకుదురు పరిదిలోని ఒక ఇంటిని గూడౌన్‌గా ఏర్పాటు చేసుకుని అక్కడ నుండి విజయవాడలోని కొన్ని షాపులకు సప్లై చేస్తారు. ఈ క్రమంలో విజయవాడ నగరంలో గుట్కాలను విక్రయిస్తున్న 14 షాపులపై దాడిచేయడం జరిగింది. వీరిపై కూడా కేసులు పెట్టడం జరిగింది. వీరితో పాటు గుట్కాగూడౌన్లను ఏర్పాటు చేసుకొనుటకు అనితెలిసి కూడా ఇళ్ళను అద్దెకు ఇచ్చిన వారిపై కూడా కేసులు కట్టి వారిని అరెస్టు చేయడం జరిగింది.

---xx---